క్లుప్తంగా

అంగన్‌వాడీ చిన్నారులకు భోజన వసతి



పుట్లూరు మండలం అరకటివేములలో చిన్నారులకు భోజనం అందించిన దృశ్యం

సాక్షి నెట్‌వర్క్: అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాల సమ్మె కొనసాగుతుండటంతో శుక్రవారం అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా చిన్నారులకు భోజన సదుపాయం కల్పించారు. తాడిపత్రి, శింగనమల, గుంతకల్లు నియోజకవర్గాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను తెరిచి గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఆయా సెంటర్లలో సచివాలయ సిబ్బంది, యానిమేటర్లు, ఆశా వర్కర్ల సాయంతో చిన్నారులకు బోజన వసతి కొనసాగించారు.

శనగలగూడూరులో అడిషనల్ ఎస్పీ పర్యటన



గ్రామస్తులతో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్‌రెడ్డి

పుట్లూరు: శనగలగూడూరు గ్రామంలో శుక్రవారం అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్‌రెడ్డి పర్యటించారు. గ్రామంలో మొహర్రం సందర్భంగా నెలకొన్న వివాదం కొనసాగుతుండటంతో అడిషనల్ ఎస్పీ గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. వివాదాలు, ఘర్షణల వల్ల కలిగే నష్టాలను ఆయన వివరించారు. ఆర్డీఓ జి.వెంకటేష్, డీఎస్పీ వెంకటశివారెడ్డి, తహసీల్దార్ మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కసాపురం ఎస్‌ఐగా దుగ్గిరెడ్డి



గుంతకల్లు రూరల్: కసాపురం ఎస్‌ఐగా బీ.దుగ్గిరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న గోపాలుడుకు అనంతపురం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయిన విషయం తెలిసిందే. అసాంఘిక కార్యకలాపాలు, చోరీల నియంత్రణపై ప్రత్యేక చర్యలు చేపడతానని ఈసందర్భంగా కొత్త ఎస్‌ఐ పేర్కొన్నారు.

నవరత్నాలతో ప్రతి కుటుంబానికీ లబ్ధి

● ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి



సంక్షేమ లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి

గుంతకల్లు రూరల్: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నక్కనదొడ్డి, నక్కనదొడ్డి తండా గ్రామాల్లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతీరెడ్డి, జిల్లా కబడ్డీ అసోషియేషన్ అధ్యక్షుడు మంజునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం నుంచి అందిన లబ్ధిని వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పథకాలను పొందాలంటే అధికారులు, పాలకుల చుట్టూ నెలల తరబడి ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేదన్నారు. కానీ జగనన్న ప్రభుత్వంలో వలంటీర్లు నేరుగా ఇంటి గుమ్మం వద్దకే సంక్షేమ పథకాలను చేరుస్తున్నారన్నారు. మాటలతో ప్రజలను మాయ చేసే ప్రభుత్వం తమది కాదని, చెప్పిన మాటకు, ఇచ్చిన హామీకి కట్టుబడి పనిచేసే జగనన్న ప్రభుత్వం అని ప్రజలకు తెలియజేశారు. నాలుగున్నరేళ్ల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో తాను ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని గుర్తు చేశారు. గతంలో ఏ ఒక్క ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాడన్నారు. అలాంటి వ్యక్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైనా ఉందని ప్రజలకు గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను మరోసారి ఆశీర్వదించి తిరుగులేని విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరమణప్ప, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి దశరథరెడ్డి, ఎంపీపీ బీవీ మాధవి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నక్కా భీమలింగప్ప, కిసాన్‌సెల్ జిల్లా కార్యదర్శి సోమిరెడ్డి, మండల కన్వీనర్ మోహన్ రావు, సచివాలయ మండల కన్వీనర్ గోవిందు నాయక్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ భీమలింగప్ప, ఎంపీటీసీ హరి, పక్కీరప్ప, శ్రీనివాస్ సాగర్, సుంకన్న, వెంకటేష్, అర్జునప్ప, జగన్నాథ్, జగదీష్, మాజీ సర్పంచ్ వెంకటేష్ నాయక్, రామాంజి నాయక్, దుర్గా నాయక్, జీవా నాయక్ పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

నక్కనదొడ్డి తండాలో శుక్రవారం పర్యటించిన ఎమ్మెల్యే వైవీఆర్ నిరుపేద మహిళ అయిన రాములమ్మకు రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. రాములమ్మ భర్త అనారోగ్యం మృతిచెందాడు. ఇద్దరు చిన్న పిల్లలను పోషించుకోలేక ఇబ్బందులు పడుతున్న రాములమ్మకు ఎమ్మెల్యే తనవంతుగా ఆర్థికసాయం అందించారు.

విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి: పట్టణంలోని బస్టాండ్ సమీపంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఉయాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు శుక్రవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి, జెడ్పీటీసీ కురుబ రమణమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బాబయ్య, కౌన్సిలర్లు ఆకుల నాగిరెడ్డి, రంగనాథరెడ్డి, రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి



యాడికిలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్యులు

యాడికి: స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదుట ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద శుక్రవారం ఆయన వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్యులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం తన ప్రాణాలనే ఫణంగా పెట్టిన పొట్టి శ్రీరాములు అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పవన్, కేదార్, రవి, మురళి, ప్రదీప్, లక్ష్మినారాయణ, మారుతీ ప్రసాద్ పాల్గొన్నారు.

గుత్తి: ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణం త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో అందరూ నడవాలని ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాకం శ్రీకాంత్, కిశోర్ బాబు పిలుపునిచ్చారు. పట్టణంలోని మన్రో సత్రం సమీపంలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద శుక్రవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు, విద్యార్థులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములును అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆర్యవైశ్య సంఘం సహాయ కార్యదర్శి నాగ సుదర్శన్, సభ్యులు పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్: అమరజీవి వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక పొట్టి శ్రీరాముల విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాముల త్యాగం మరువలేనిదన్నారు. రాజధానిలో పొట్టి శ్రీరాములకు చిహ్నంగా ఓ స్మృతి వనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సురేంద్రనాథ్, కోశాధికారి విసి రాజా తదితరులు పాల్గొన్నారు.

మిరప సాగులో మెలకువలు పాటించాలి

గుంతకల్లు రూరల్: మిరప సాగులో సరైన మెలకువలు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చునని మండల హార్టికల్చర్ ఆఫీసర్ మిత్రవింద మాధవి, ఏఓ స్వాతి సూచించారు. శుక్రవారం పులగుట్టపల్లిలో మిరప పంటపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ కదిరప్పతో కలిసి వారు మిరప సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం రైతులు సాగుచేసిన మిరప పంటను పరిశీలించి నల్లతామర తెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాడాల్సిన మందులను తెలియజేశారు. అందుకు సంబంధించిన కరపత్రాలను రైతులకు పంపిణీ చేశారు.

డ్రైనేజీ నిర్మాణం పరిశీలన



ఆనందరావుపేటలో డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల: ఆనందరావుపేట గ్రామంలో డ్రైనేజీ పనులను శుక్రవారం ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పరిశీలించారు. గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్యను దృష్టికీ తీసుకరావడంతో రూ.23 లక్షలు మంజూరు చేయించారు. ఇప్పటికే తాగునీటి సమస్య పరిష్కారం అయింది. డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయించుకోవాలని గ్రామస్తుకు సూచించారు. డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, రామాంజినేయులు, నరసింహులు ఉన్నారు.

కుల అహంకారంతోనే రామోజీ రోత రాతలు



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ మాజీ చైర్మన్ రామలింగప్ప

గుంతకల్లుటౌన్: సీఎం జగన్ విద్యారంగంలో తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణలకు దేశవ్యాప్తంగా ప్రశంసలు కురిపిస్తుంటే రామోజీ మాత్రం కులాహంకారంతో తన రోత రాతల ద్వారా విషం చిమ్ముతున్నారని వైఎస్సార్‌సీపీ బీసీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్.రామలింగప్ప మండిపడ్డారు. శుక్రవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లిస్తే రామోజీకొచ్చిన నొప్పేంటని ఆయన ప్రశ్నించారు. టీడీపీ అధినేత చంద్రబాబును అందలమెక్కించాలనే ఉద్దేశంతో రామోజీరావు జర్నలిజం ముసుగులో సీఎం వైఎస్.జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మరీ ముఖ్యంగా పేదపిల్లల చదువులపైనా తప్పుడు రాతలు రాస్తూ జర్నలిజం విలువలకు పాతరేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేష్, రామోజీ పిల్లలు ట్యాబ్‌ల ద్వారానే ఇంగ్లిష్ నేర్చుకుని టెక్నాలజీని పెంపొందించుకున్నారన్న విషయాన్ని మరిచారన్నారు. పేద పిల్లల భవిష్యత్తును బుగ్గిపాల్చేయాలని చూస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకప్ప మాట్లాడుతూ సెల్‌ఫోన్, కంప్యూటర్, టెక్నాలజీలను కనిపెట్టానని ఢంకా బజాయించుకునే చంద్రబాబు హయాంలో అప్పుడేమీ చెడు జరగలేదా అని ఆయన ప్రశ్నించారు. ట్యాబ్‌ల ద్వారా పిల్లలు అశ్లీలచిత్రాలు చూస్తున్నారని రాయడమంటే బడుగు, బలహీనవర్గాల పిల్లల్ని అవమానపరిచినట్టేనన్నారు. ఇకపై ఈ రోత రాతలు రాయడం మానుకోవాలని ఆయన హితవుపలికారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకప్ప, కోఆప్షన్‌సభ్యులు ఫ్లయింగ్‌మాబు, నూర్‌నిజామి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి బావన్న, పట్టణ అధ్యక్షుడు ప్రతాప్‌లు పాల్గొన్నారు.

కబడ్డీ విజేత రజాపురం జట్టు

గుత్తి: పట్టణంలోని ఎంఎస్ డిగ్రీ కాలేజీలో క్రిస్మస్ సంబరాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన కబడ్డీ పోటీల్లో రజాపురం జట్టు విజేతగా నిలిచింది. రెండు రోజులు పాటు జరిగిన పోటీల్లో గుత్తి, ప్యాపిలి, పామిడి, గుంతకల్లు, యాడికి మండలాలకు చెందిన డిగ్రీ , జూనియర్ కాలేజీ బాలికల జట్లు పాల్గొన్నాయి. ఫైనల్లో రజాపురం బాలికల జూనియర్ కళాశాల జట్టు– ప్యాపిలి జూనియర్ కాలేజీ జట్టుపై విజయం సాధించింది. రజాపురం జట్టుకు రూ. 5 వేలు నగదుతో పాటు షీల్డ్, మెడల్స్, రన్నర్స్‌గా నిలిచిన ప్యాపిలి జట్టుకు రూ. 2500 నగదుతో పాటు మెడల్స్ అందజేశారు. ప్రిన్సిపాల్ నీలిమ, ఆఫీస్ సూపరిండెంట్ బింగి కిరణ్‌బాబు, అధ్యాపకులు అన్వర్ బాషా, జాషువా, రమణ, షెక్షావలి, సత్యనారాయణ రెడ్డి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న వహిదా

బుక్కరాయసముద్రం: ఇంజినీరింగ్ విద్యార్థులకు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని టాప్ ప్రోగ్రాం స్పోక్ స్టాఫ్ స్కిల్ ట్రైనర్, టీఅండ్‌పీటీం టోస్ట్ మాస్టర్ వహిదా పేర్కొన్నారు. శుక్రవారం రోటరీపురంలో ఉన్న ఎస్‌ఆర్‌ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్‌ఆర్ ఇన్సియేటివ్ కింద టాటా (అఫిర్మేటివ్ యాక్షన్ పోగ్రాం టాటా అఫిర్మేటివ్ పోగ్రాం) యూత్ ఎంప్లాయిమెంట్ పోగ్రాం (ఏప్) కింద ట్రెనింగ్, ప్లేస్‌మెంట్ సెల్ ప్రిలిమినరీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వహిదా మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకుంటే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య సాంకేతిక నైపుణ్యాలు, అధునాతన సామర్థ్యాలను ప్రోత్సహించడంలో అందించడంలో టీసీఎస్ ఏవిధంగా సాయపడుతుందో వివరించారు. అనంతపురం జిల్లాలో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం ఉన్న ఏకైక ప్రవేటు ఇంజినీరింగ్ కళాశాల ఎస్‌ఆర్‌ఐటీ ఒక్కటి మాత్రమే అన్నారు. ఎస్‌ఆర్‌ఐటీలో టీసీఎస్ టాప్ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతోందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలకృష్ణ, టీపీఓ రంజిత్‌రెడ్డి, ఏటీపీఓ భార్గవరెడ్డి, సుదీర్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

కానిస్టేబుళ్లకు అభినందనలు



శ్రీనివాసులుకు మెమొంటో అందిస్తున్న ఎస్పీ

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని దేవర కొండపై గురువారం ఆత్మహత్యకు యత్నించిన రమేష్‌బాబు అనే వ్యక్తి కాపాడిన బీకేఎస్ కానిస్టేబుళ్లు శ్రీనివాసులు, వీరనారప్పను జిల్లా ఎస్పీ అన్బురాజన్ అభినందించారు. వీరు చేసిన సేవకు ప్రతి పలంగా మెమొంటోతోపాటు రూ.2 వేల చొప్పున నగదు రివార్డును అందించారు.

లోక రక్షకుడు ఏసు క్రీస్తు

పామిడి: సర్వ మానువులను వారి పాపాల నుంచి రక్షించడానికి ఈ లోకానికి వచ్చిన లోక రక్షకుడు క్రీస్తు అని ఏపీఎస్‌పీఎఫ్ రాయలసీమ రీజనల్ జోన్ చైర్మన్, బైబిల్ మిషన్ ఏఓ బందెల రాజు అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక బందెల వారి కుటుంబాలు, పామిడి సమైక్య క్రైసవ సంఘాలు, బంధుమిత్రుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుక నిర్వహించారు.

ముస్లింల అభ్యున్నతికి జగనన్న కృషి



సంక్షేమ పథకాల బ్రోచర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

తాడిపత్రి అర్బన్: ముస్లింల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం నేతలు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక మసీద్ ఏ హుఏసీలో హర్ దిల్‌మే వైఎస్సార్ హమ్ సబ్ జగన్‌కే సాత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు జావిద్‌ఖాద్రీ మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల పాలనలో సీఎం వైఎస్.జగన్ ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. ముస్లింలకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మైనార్టీలందరూ జగనన్నకు మద్దతివ్వాలని కోరారు. నాయకులు బాబా ఫకృద్దీన్, షామీర్, హాజీ, ఖదీర్, బోటు, జబీల్, అహ్మమద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

గుంతకల్లు రూరల్: ఎస్.కొట్టాల, నరసాపురం గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకటరమణప్ప శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు హాజరుకావాలని సూచించారు.

గోవా మద్యం పట్టివేత

గుంతకల్లు: గోవా నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సెబ్ సీఐ మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుంతకల్లు రైల్వే స్టేషన్ సమీపంలో తనిఖీలు చేస్తుండగా ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడన్నారు. అతడిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా రెండు బాక్సుల్లో దాదాపు 24 ఫుల్‌బాటిల్స్ గోవా మద్యం పట్టుబడిందిన్నారు. నిందితుడు నంద్యాలకు చెందిన షేక్ నూర్ గోవా నుంచి అక్రమంగా రైళ్లలో తరలిస్తూ ఎక్కువ రేట్లు విక్రయిస్తూ అమ్మకాలు చేస్తున్నట్లు తేలిందన్నారు. గుంతకల్లు ఆర్‌టీసీ డిపో వద్ద వజ్రకరూరు మండలం ఛాయాపురానికి చెందిన బోయ లక్ష్మీదేవిని అదుపులోకి తీసుకొని 18 కర్ణాటక టెట్రా ప్యాకెట్లును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

వైఎస్సార్‌సీపీ కమిటీల్లో గుంతకల్లు వాసులకు చోటు

గుంతకల్లు: వైఎస్సార్‌సీపీ జిల్లా అనుబంధ విభాగాల్లో నియోజకవర్గానికి చెందిన పలువురికి చోటు దక్కింది. బీసీ విభాగం జిల్లా ప్రధానకార్యదర్శిగా నక్కనదొడ్డి సుంకన్న, సంయుక్త కార్యదర్శులుగా సీ.భారత్, సీ.సుంకన్న, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా శామ్యూల్, కార్యదర్శిగా బి.సూరి, సంయుక్త కార్యదర్శులుగా మేరీ, బి.బసప్ప, సాంస్కృతిక విభాగం ఉపాధ్యక్షుడిగా మల్లికార్జునశాస్త్రి, సంయుక్త కార్యదర్శులుగా రంగనాయకులు, జరీనా, ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడిగా వై.రాజశేఖర్‌రెడ్డి, కార్యదర్శిగా వినోద్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా షావలి, తిమ్మారెడ్డి, ముస్లిం మైనార్టీ విభాగం జిల్లా కార్యదర్శిగా గఫార్‌ఖాన్, సంయుక్త కార్యదర్శులుగా కే.అన్వర్, రజాక్‌ను నియమించారు. పంచాయితీ రాజ్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బి.వెంకటరాముడు, సంయుక్త కార్యదర్శులుగా గా రాజారెడ్డి, జగన్, ప్రచార విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్యామ్, కార్యదర్శిగా జిలాన్, జాయింట్ సెక్రెటరీగా దాదాఖలందర్, రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుభాష్‌రెడ్డి, సెక్రటరీగా రమణరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా పి.శివమ్మ, బైపురెడ్డి, ఎస్సీసెల్ విభాగం జనరల్ సెక్రటరీగా ముని, సెక్రటరీగా జీ.బావన్న, సంయుక్త కార్యదర్శులుగా కే.ప్రతాప్, హెచ్.విజయలక్ష్మీ, ఎస్టీ సెల్ విభాగం జిల్లా సెక్రటరీగా సర్వేశ్‌నాయక్, సంయుక్త కార్యదర్శులుగా వెంకటేష్‌నాయక్, రామకృష్ణానాయక్ నియమితులయ్యారు. విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎండీఆర్ ఖలీల్, కార్యదర్శిగా పి.రమేష్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా హనుమేష్, దాదఖలందర్, వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా సంపత్‌కుమార్, కార్యదర్శిగా రాము, సంయుక్త కార్యదర్శులుగా రమానాథ్‌రెడ్డి, మస్తాన్, వికలాంగుల విభాగం జిల్లా కార్యదర్శిగా కే.కనకరాజు. సంయుక్త కార్యదర్శులుగా జయన్న, మహమ్మద్‌ముస్తాఫా, చేనేత విభాగం జిల్లా కార్యదర్శిగా టీ.గోపి, సంయుక్త కార్యదర్శులుగా మహ్మమద్, ఎస్,వెంకటేష్‌ను నియమించారు. యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా పీ.సునీల్, సంయుక్త కార్యదర్శులుగా అంజి, చుక్క సూరి, వైఎస్సార్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా జీ.లోక్‌నాథ్‌స్వామి, కార్యదర్శిగా రామ్‌సుబ్బారెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా కుమార్, రంగనాయకులు, వైఎస్సార్‌టీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శిగా వై.శ్రీధర్‌రెడ్డి, కార్యదర్శిగా రామాంజినేయులు, సంయుక్త కార్యదర్శులుగా ప్రభాకర్‌రెడ్డి, చెరువు రమేష్ ఎంపికయ్యారు.

శింగనమల నియోజకవర్గంలో..

శింగనమల: నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులకు పలువురికి వైఎస్సార్‌సీపీ అనుబంధ కమిటీల్లో చోటు లభించింది. వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బయ్యన్న, కార్యదర్శిగా రామాంజినేయులు, సహాయ కార్యదర్శులుగా శ్రీరాములు, కె.మారుతి, క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శిగా బి.రామకృష్ణ, కె.ఓబిలేసును నియమించారు. కల్చరల్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా అంకిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కార్యదర్శిగా బాలవెంకటరెడ్డి, ఐటీ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎం.రఘునాథరెడ్డి, కార్యదర్శిగా ఎం.రామాంజనేయులు, సహాయ కార్యదర్శులుగా పప్పూరు మహమ్మద్‌రఫీ, సతీష్‌రెడ్డి, మహిళ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి.లక్ష్మీకళ, కార్యదర్శిగా సుజాతరెడ్డి, సహాయ కార్యదర్శులుగా ఎ.రాములమ్మ, భీమిరెడ్డి సావిత్రిని నియమితులయ్యారు. ముస్లిం మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అమీర్, కార్యదర్శిగా రషీద్‌పీరా, వై.బాబాఫకృద్దీన్, కడియం జాఫర్ నియమించారు. పంచాయతీరాజ్ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎస్.శివాంజినేయులు, ప్రధాన కార్యదర్శిగా కె.రంగయ్యనాయుడు, కార్యదర్శిగా గొల్లారెడ్డి, సహాయ కార్యదర్శిగా పి.మహేశ్వర్‌రెడ్డి, ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడిగా టి.ఈశ్వర్‌రెడ్డి, కార్యదర్శిగా పి.సూర్యచంద్రారెడ్డి, సహాయ కార్యదర్శులుగా వి.రాజకుళ్లాయిరెడ్డి, ఎం.శ్రీకాంత్‌రెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడిగా ఎన్‌వి నారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఆర్.శ్రీనివాసులురెడ్డి, కార్యదర్శులుగా ఎన్.శివశంకర్‌రెడ్డి, జి.శివారెడ్డి, సహాయ కార్యదర్శులుగా ఆర్.వెంకటరాముడు, ఎ.తాతిరెడ్డిని నియమించారు. ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎ.శ్రీరాములు, కార్యదర్శిగా ఆదినారాయణ, సహాయ కార్యదర్శిగా లక్ష్మీనారాయణ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా సాకే రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బాబునాయక్, కార్యదర్శిగా రాములప్ప, సహాయ కార్యదర్శిగా వై.జి.వెంకటేసు, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కిట్ట రాజేష్, వాణిజ్య విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పురుషోత్తం నాయుడు, కార్యదర్శిగా కె.వెంకటనారాయణరెడ్డి, సహాయ కార్యదర్శిగా హనుమంతురెడ్డి నియమితులయ్యారు. వికలాంగుల విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెడ్డిగారి చంద్రశేఖర్, పాముల రమేష్, కార్యదర్శులుగా పి.ఈశ్వరయ్య, అదిరింటి రాము, చేనేత విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్.భాస్కర్, కార్యదర్శిగా ఎం.రాజు, సహాయ కార్యదర్శులుగా రంగం రమేష్, సంజీవరాయుడు, యూత్ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా బి.రామాంజులరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎం.దినేష్‌రెడ్డి, కార్యదర్శిగా రంగారెడ్డి, సహాయ కార్యదర్శులుగా జే.లోకేష, ప్రవీణ్‌ను నియమించారు.వైఎస్సార్ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సీ.హనుమంతురెడ్డి, కార్యదర్శిగా ఎ.రమేష్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా పి.మహేశ్వర్‌రెడ్డి, తాతిరెడ్డి, వైఎస్సార్‌టీయూసీ జిల్లా కార్యదర్శిగా జీ.కాటమయ్య నియమితులయ్యారు.

తాడిపత్రి నియోజకవర్గంలో..

తాడిపత్రి: వైఎస్సార్‌సీపీ జిల్లా అనుబంధ విభాగాల్లో నియోజకవర్గానికి చెందిన పలువురికి చోటు దక్కింది. బీసీ విభాగం జిల్లా కార్యదర్శిగా పాశం నారాయణస్వామియాదవ్, సంయుక్త కార్యదర్శులుగా వి.గంగాధర్, కేమాధవి, క్రిస్టియన్ మైనార్టీ విభాగం జిల్లా పధాన కార్యదర్శిగా యల్లనూరు మాదాసు జాన్సన్, కార్యదర్శిగా అనిల్ జాషువా, సంయుక్త కార్యదర్శిగా పుట్లూరి జాన్ కోరేష్, సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎం.సునిత, కార్యదర్శిగాఆర్ఎస్ లక్ష్మీ, సంయుక్త కార్యదర్శులుగా గొల్ల రామకృష్ణ, మాయకుంట్ల పార్వతి, ఐటీ విభాగం జిల్లా ప్రధానకార్యదర్శిగా జీవీ రాఘవరెడ్డి, కార్యదర్శిగా బొల్లిశివకేశవరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా మొడియం హుసేన్‌పీరా, ఆర్.సూర్యప్రకాష్‌రెడ్డి, మహిళా విభాగం సంయుక్త కార్యదర్శులుగా మౌలేశ్వరి, నూర్ షరీఫా, ముస్లిం మైనార్టీ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా షేక్ అన్వర్‌బాషా, కార్యదర్శిగా షేక్ బాబా ఫకృద్దీన్, సంయుక్త కార్యదర్శులుగా షేక్ టోపీ సాహెబ్, ఎస్.ఇంతియాజ్‌ను నియమించారు. పంచాయితీరాజ్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కే.శ్రీనివాసులు, కార్యదర్శిగా వై.రామ్మోహన్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా ఎం.మునిరెడ్డి, టి.కమలాకర్‌రెడ్డి, ప్రచార విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా షేక్ షబ్బీర్, కార్యదర్శగా అలీ హుసేన్‌బాబా, సంయుక్త కార్యదర్శులుగా వెంకటనాగయ్య, జి.మధుసూదన్ రెడ్డి, రైతు విభాగం జిల్లా జిల్లా ఉపాధ్యక్షుడిగా సుబ్బారావు, కార్యదర్శిగా మాధవరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా రాజేశ్వరరావు, నరేంద్ర, ఎస్సీ సెల్ విభాగం జనరల్ సెక్రటరీగా పూల బాలరాజు, సెక్రటరీగా డి.సునీల్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా కాంతమ్మ, రమేష్, ఎస్టీ సెల్ విభాగం జిల్లా సెక్రటరీగా విజయ్‌భాస్కర్, సంయుక్త కార్యదర్శులుగా రామాంజనేయులు, నాగార్జున నియమితులయ్యారు. విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగాగా జి.కేశవరెడ్డి, కార్యదర్శిగా కే.మారుతీకుమార్, సంయుక్త కార్యదర్శులుగా పి.మారుతి, వంశీకృష్ణయాదవ్, వాణిజ్య విభాగం జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శిగా వై.హరినాథరెడ్డి, కార్యదర్శిగా ఎం.అజయ్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా వీరాంజనేయులు, వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడిగా ఎం.రంగనాథరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉపేంద్రగౌడ్, కార్యదర్శులుగా ఎం.ధనుంజయరెడ్డి, రత్నమయ్య, సంయుక్త కార్యదర్శులుగా పవన్‌కుమార్, నాగభూషణరెడ్డి, చేనేత విభాగం జిల్లా కార్యదర్శిగా పి.శివప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా లక్ష్మీనారాయణ, గోవిందును నియమించారు. యువజన విభాగం కార్యదర్శిగా టి.శివప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా సీహెచ్‌శ్రీనివాసులు, నాగేశ్వరరావుయాద్, వైఎస్సార్ సేవాదళ్ జిల్లా ప్రధానకార్యదర్శిగా లక్ష్మీరంగయ్య, సంయుక్త కార్యదర్శులుగా అల్లాబకాష్ రియాజ్ బాషా, విశ్వనాథరెడ్డి, వైఎస్సార్‌టీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శిగా పి.నాగిరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా పి.జనార్దన్‌రెడ్డి, పురుషోత్తం ఎంపికయ్యారు.